# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 335 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 22-1 -2025 | వెల : .రూ. 5.00




## రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

- ఒకరు యువశక్తి....మరొకరు మహిళా శక్తి
- కీర్తించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

బెంగళూరు,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలను ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శక్తి స్వూరుపులగా కొనియాడారు. ప్రియాంక 'స్త్రీ శక్తి'కి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'కి చిహ్నాలుగా పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావిలో నిర్వహించిన 'గాంధీ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ప్రసంగించారు. 'స్వాతంత్ర్య పోరాటయోధులు కిత్తూరు

-మిగతా 2 లో






## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

### తెలంగాణ ప్రభుత్వంతో యూనీలీవర్ ఒప్పందం

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- అమెజాన్, యూనీలీవర్, స్కై రూట్ ఏరోస్పేస్, సిఫి టెక్నాలజీస్ ప్రతినిధులతో నేడు రేవంత్ భేటీ
- పలు ఒప్పందాలు చేసుకొనే అవకాశం

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ

-మిగతా 2 లో




## కుంభమేళాలో వివిపిల తాకిడి

- ఫిబ్రవరి 5న మోడీ రాక
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు

-మిగతా 2 లో



## జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు
- బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం

వాషింగ్టన్,
అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా

-మిగతా 2 లో



## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

- ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,
ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా

-మిగతా 2 లో

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు..

# వంచన రాజ్యం

- రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది
- రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలు
- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి

-మిగతా 2 లో




## యువత జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ

- బీజెపీ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్

న్యూఢిల్లీ,
భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ

-మిగతా 2 లో

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి
- చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు
- నక్సల్స్ లేని భారత్ దిశగా అడుగులు అంటూ అమిత్ షా ట్వీట్



రాయపూర్,
ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నారు.

-మిగతా 2 లో

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)

యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ



యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

(మొదటి తరువాయి)

రాణి చెన్నమ్మ, ఝాన్సీ లక్ష్మీ బాయ్‌తో ప్రియాంకను ప్రజలు పోల్చుకుంటున్నారు. ప్రియాంక స్త్రీ శక్తికి చిహ్నం. ఆమె ఎంతో దృఢమైన మహిళ. తన తండ్రి రాజీవ్ గాంధీ మరణం తర్వాత ఆమె తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. బెళగావి బిడ్డ కిత్తూరు రాణి చెన్నమ్మ గొప్ప మహిళ. ఆమె ప్రజల కోసం ఎంతో పోరాటం చేశారు. ప్రస్తుతం భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రియాంక పోరాడుతున్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. 'ప్రియాంక స్త్రీ శక్తికి.. రాహుల్ గాంధీ యువశక్తికి చిహ్నం. మేమంతా ప్రజల వెంటే ఉంటాం' అని అన్నారు. ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబమే లక్ష్యంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# కుంభమేళాలో వివిపిల తాకిడి

(మొదటి తరువాయి)

ప్రముఖుల సందడి కొనసాగుతోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

(మొదటి తరువాయి)

గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈసందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా



వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ ఈ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హామీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

(మొదటి తరువాయి)

మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్‌ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# యువత జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ

(మొదటి తరువాయి)

మార్చుకుందని ఆరోపించారు. 'భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్‌సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు' అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియో పోస్టు పెట్టారు. '28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బిహార్‌కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం' అని హామీ ఇచ్చారు. కాగా.. గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

చిత్తూరు జిల్లావాసి అయిన చలపతిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కు చేరిందని పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తెల్లవారుజామున జరిపిన గాలింపులో మరో 14 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని ఆయన తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ లాంటిదన్నారు. మన భద్రతా బలగాలకు ఇదో గొప్ప విజయం అని అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో నక్సలిజం చివరి దశలో ఉందని ఎద్దేవా చేశారు. సీఆర్‌పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని షా చెప్పారు. అయితే, ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19వ తేదీ రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతుంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 16 మంది మావోలు మరణించగా.. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డూ, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

## తెలుగు పంచాంగం 22 /1/2025, బుధవారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:49
సూర్యాస్తమయం: సాయంత్రం 6:04
తిథి
కృష్ణ పక్ష అష్టమి
ప్రారంభం: జనవరి 22 ఉదయం 1:10
ముగింపు: జనవరి 23 ఉదయం 2:48
నక్షత్రం
ఆర్ద్ర
ప్రారంభం: జనవరి 21 రాత్రి 5:45
ముగింపు: జనవరి 22 రాత్రి 7:51
శుభ సమయాలు
అమృతకాలం: రాత్రి 12:30 నుండి 2:08 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 12:18 నుండి 1:41 వరకు
యమగండం: ఉదయం 7:11 నుండి 8:34 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:31 నుండి 12:13 వరకు
సాయంత్రం 3:14 నుండి 3:56 వరకు
వర్జ్యం: సాయంత్రం 6:00 నుండి రాత్రి 7:40 వరకు
పండితుల సూచన
బుధవారం రోజు విష్ణుమూర్తి పూజకు విశేషమైనది. విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీవిష్ణు పూజ చేస్తే అభీష్ట సిద్ధి లభిస్తుంది.

# ఛాంపియన్ ట్రోఫీ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్

-టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

-కొందుర్గు మండలం ఆగిరాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంటు






**కొందుర్గు, జనవరి 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొందుర్గు మండలం ఆగిరాల గ్రామంలో జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీ సీసన్-2 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరము ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పట్టు సాధించడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రారంభోత్సవ సందర్భంగా తెలిపుతూ మనిషి సాధించాలనుకుంటే కానిదేది లేదన్నట్లు క్రీడాకారులుగా క్రీడలపై ఇష్టం పెంచుకొని ఆడితే గ్రామస్థాయి నుండి జిల్లా రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయికి రాణించవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో క్రీడలపై మక్కువ పెంచుకుంటున్న క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ ,కొందుర్గు జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కొందుర్గు మాజీ ఎంపిపి తనయుడు పోతురాజు గోపాల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాదేవ్పూర్ రవిందర్ రెడ్డి,పార్వత పూర్ మాజీ సర్పంచ్ బాల్వంత్ రెడ్డి,ఆగిరాల మాజీ సర్పంచ్ భీమయ్య,ఎంకిర్ యాల్ మాజీ సర్పంచ్ గోవింద్,తంగేలపల్లి మాజీ సర్పంచ్ బాల్ రాజు,చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్,మాదేవ్ పూర్ మాజీ సర్పంచ్ రాం చెంద్రయ్య, గంగనాగూడ మాజీ సర్పంచ్ శేఖర్,చిన్నఎలికి చెర్ల మాజీ సర్పంచ్ శేఖర్, అయోధ్యపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,జిల్లెడ్ చౌదరి గూడ మండలం సర్పంచ్ల సంగం ప్రెసిడెంట్ బాబురావు, బిఆర్ఎస్ నాయకులు బాల్ రాజు,లింగం గౌడ్,ఖలాం,తెలంగాణ రమేష్,మహేష్ యాదవ్,గొడుగు సత్యం,సారా శివయ్య, అనంతయ్య,శేఖర్ గౌడ్,ప్రవీణ్, ఉప్పరి సత్యం చెంద్రయ్య, పెరుమల్ రెడ్డీ,రాజు, దినేష్ సాగర్,గుట్ట రాజు, సుదీర్,మధు ఆర్గ నైసర్లు, క్రీడాకారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ టౌన్ లోకి ఇతర డిపోల బస్సులు

-రేపటినుండి ఉమ్మడి మహబూబ్ నగర్ రీజియన్ లోని ఇతర డిపోల బస్సుల రాక

- రేపు బస్సు సేవలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-షాద్ నగర్ లో మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్



**షాద్ నగర్, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి వచ్చే ఇతర డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు గత పదేళ్ల నుండి బైపాస్ మీదుగా వెళ్ళిపోతుండడంతో స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో రేపటినుండి ఆ సమస్య తీరబోతుందని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఆర్టీసీ బస్సు సౌకర్యాలపై మాట్లాడారు. హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, వనపర్తి, కర్నూల్, కొల్లాపూర్ కు వెళ్ళే ఎక్స్ ప్రెస్ బస్సులు షాద్ నగర్ డిపోకు రాకుండా బైపాస్ మీదుగా వెళ్లేవని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత షాద్ నగర్ పట్టణానికి డిపోకు రాకుండా బస్సులు అన్ని బైపాస్ మీదుగా వెళ్లిపోయావని దీనివల్ల స్థానికులు ఎన్నో సందర్భాల్లో ఆందోళనలు నిరసనలు వ్యక్తం చేశారని గత ప్రభుత్వం దీనిపై పట్టించుకోలేదని మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ స్పష్టం చేశారు. అందువల్ల షాద్ నగర్ పట్టణం నుండి మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, వనపర్తి, కొల్లాపూర్ కు వెళ్ళే ప్రయాణికులు సమయానికి బస్సులు దొరకక ఇబ్బందులకు గురి అయ్యేవారన్నారు. ఇట్టి సమస్యను ప్రయాణికులు, షాద్ నగర్ పట్టణ నాయకులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకొని వచ్చారని సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే శంకర్ ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి, ఆర్టిసి రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళి హైదరబాద్ నుండి పైన పేర్కొన్న డిపో బస్సులు షాద్ నగర్ బస్ డిపోకు వచ్చి మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, వనపర్తి, కర్నూల్, కొల్లాపూర్ కు వెళ్ళేటట్లు ఆదేశాలు జారీ చేయించారని సంతోషం వ్యక్తం చేశారు. తేది 22న ఇట్టి సర్వీసులు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

**షాద్ నగర్ డిపో బస్ స్టేషన్ నుండి బయలుదేరే సమయాలు**
1. మహబూబ్ నగర్ వైపు ఆర్టీసీ బస్సు సమయాలు 08:40, 10:20, 20:00, 20:30
2. నారాయణపేట వైపు: 14:30,19:15
3. కర్నూల్ వైపు: 16:25
4. వనపర్తి వైపు : 16:05
5. కొల్లాపూర్ వైపు: 10:30
6. నాగర్ కర్నూల్ వైపు: 05:00,14:30,15:00
7. కొత్తకోట వైపు: 09:30

హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్ స్టేషన్ సమయాలు
1. హైదరాబాద్ నుండి షాద్ నగర్ వైపు ఆర్టీసీ బస్సు సమయాలు: 3:30, 7:10, 8:00, 8:50, 9:00, 9:05, 9:40, 13:00, 13:05, 13:30, 14:35, 14:55, 17:45, 18:30, 19:00..


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో మొత్తం 15 ట్రిప్పులు ఒక డిపో నుండి రెండు ట్రిప్పుల మేర ప్రయాణ సౌకర్యం ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రజలు ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని రేపటి నుండి వినియోగించుకోవాలని ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా రేపు ఈ బస్సు సర్వీసులను ప్రారంభిస్తారని మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాయక్, వీర్లపల్లి మహబూబ్, సయ్యద్ ఖదీర్, రమేష్ బచ్చలి నరేష్ శ్రీహరి గౌడ్ మల్లేష్, గంగ మౌని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన బూత్ అధ్యక్షులకు సన్మానం



**ఆమనగల్లు, జనవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన బూత్ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి. కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్ మాట్లాడుతూ, రానున్న ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల్లో మరోసారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరాలని, ముఖ్యంగా తమ తమ భూత్‌లలో బిజెపి పార్టీ భారీ మెజార్టీ గెలవాలని, మరోసారి ఆమనగల్లు మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతంకై భూత్ స్థాయిలో బలోపేతం అయితేనే మున్సిపాలిటీ మరోసారి కైవసం చేసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, మరోసారి విజయ తీరానికి చేర్చవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త నాయకుల పైన ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవిరాథోడ్, విష్ణు, ప్రవీణ్ రెడ్డి, సాయిబాబ, అశోక్, తల్లోజు శ్రీను, పవన్ కాళ్యాణ్, శ్రీనివాస్, గోరటి నరసింహ, కృష్ణ, గుజ్జరి శ్రీను, పాలాది శ్రీను, సంపంగి శ్రీనివాస్, కేశవులు, పాపయ్య, బాలు, జగన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట పి.హెచ్.సి.లో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమం



**కేశంపేట, జనవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రోగ్రామును డాక్టర్ వి. విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ.పి సేవలను పరిశీలించి, ఆసుపత్రిలో కాన్పు అయిన పేషంట్లతో మాట్లాడి తల్లి బిడ్డల క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని స్టాఫ్ నర్స్ మరియు వైద్యాధికారి డాక్టర్ నికితకు తెలియజేశారు. ఆరోగ్యమైన రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. అక్కడికి వచ్చిన ఆశలతో మాట్లాడుతూ, బీపీ మరియు షుగర్ పేషెంట్లకు రెగ్యులర్గా గ్రామాలలో మందులు అందించాలని, అబాకాడును క్రియేషన్ అందరికీ చేయాలని సూచించారు. హై రిస్క్ గర్భవతులను కాకుండా, నార్మల్ అయ్యే కాన్పులను కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, గ్రామాలలో గర్భవతులను ఎర్లీగా గుర్తించాలని, గర్భవతులకు పోషకాహారం గురించి చెప్పాలని సూచించారు.
కేశంపేటలో మొత్తం 64 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించగా, అందులో 15 మందికి రక్తపు నమూనాలు సేకరించి హైదరాబాద్ టీ హబ్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత, వైద్యాధికారులు సంధ్య, రతన్లాల్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఎంపీహెచ్వోలు ఉపేందర్రెడ్డి, నరసింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మెర్సిలిన్, డీఈఓ హనుమంతు, రవి కుమార్, ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు




**కడ్తాల్ జనవరి 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలపై వివరాలను అందజేశారు.
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డు నిరంత ప్రక్రియ అని, ఎలాంటి అపోహలకు లోనవ్వవద్దని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు తప్పనిసరిగా ఇస్తామని, పాత రేషన్ కార్డులు యధావిధిగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభల్లో12,07,558 దరఖాస్తులు పరిశీలించబడినాయని,. అలాగే, ఇండ్లు లేని నిరుపేదలకు రేకుల ఇళ్లకు శిథిలా వ్యవస్థలో ఉన్నవారికి గూడు లేని నిరుపేదలందరికీ తప్పకుండా ఇండ్లు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కడ్తాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ డి టి ఓ, తాసిల్దార్ ఆదిత్య రాజ్, అగ్రికల్చర్ ఆఫీసర్ అనసూయ, చల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పర్వతాలు యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి..!

-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయి.. ఎవరు కూడా ఆందోళన చెందకూడదు..!

-కాంగ్రెస్ పార్టీ పొందూరు మండల అధ్యక్షులు ఏ కృష్ణారెడ్డి..!

**షాద్ నగర్, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం, కొందుర్గు మండలంలోని చేరకుపల్లి, విశ్వనాథ్ పురం, ఎంకేపల్లి, పాత ఆగిరాల.. పలు గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ప్రజాపాలన గ్రామసభల్లో కుందుర్గు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి లతో కలిసి ఎంఈఓ గాయిత్రి దేవి, ఆర్ అండ్ బి ఎ ఈ రాజశేఖర్, విశ్వనాథ్ పూర్ క్రాంతి, ఎ పి ఒ ప్రత్యేక అధికారి లాలయ్య



పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండలం అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని కృష్ణారెడ్డి రెడ్డి పేర్కొన్నారు. జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, సిబ్బంది యంత్రాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్, నాగమయ్య, పిట్టల శ్రీనివాస్, సత్యం.. తదితర కాంగ్రెస్ నాయకుల తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి

**వంగూర్, జనవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వంగూర్ మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యుడు వంశీకృష్ణ మరియు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి లయన్స్ క్లబ్ లను అభినందించారు. వంశీకృష్ణ మాట్లాడుతూ, “ఇలాంటి మారుమూల ప్రాంతాలలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం ప్రశంసనీయమైన విషయం. లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు కార్యక్రమాలను నేను పరిశీలిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ సేవలు అందిస్తూ, వీరిని ప్రశంసించడం, ప్రోత్సహించడం ఎంతో అవసరం,” అని పేర్కొన్నారు. కవీఎన్ రెడ్డి మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ కార్పొరేట్ సేవలు అందించడం మామూలు విషయం కాదు. అందుకు కారణమైన




డాక్టర్స్ అందరూ అభినందనీయులు,” అని తెలిపారు.పోల్కంపల్లి వాసి స్టార్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పర్యవేక్షించారు. ఇలాంటి దాతల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పి డి జి చెన్న కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, పి డి జి లయన్ జి చెన్న కిషన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, హైదరాబాదు స్టార్స్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, రీజియన్ చైర్ పర్సన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కండె ఓంకారం, ఎం చంద్రశేఖర్, బావండ్ల వెంకటేష్, మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, బి. లక్ష్మారెడ్డి, బండెల రామ్ చంద్రా రెడ్డి, జూలూరి లింగయ్య రామ్ రెడ్డి, జూలూరి రమేష్, సంపత్, వెంకటస్వామి తదితరులతో పాటు స్టార్ క్లబ్ సభ్యులు సంతోక్ సింగ్, అశోక్ రెడ్డి, సంజీవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డా. దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో డా. కృష్ణ, డా. పోలా మురళీధర్, డా. మహేంద్రకుమార్ రెడ్డి, డెంటిస్ట్ డా. హరీష్ రెడ్డి లతో కూడిన వైద్య బృందం 690 పైచిలుకు మందికి వైద్య సేవలు, మందులు, మధుమేహ నిర్ధారణ, ఇ సి జి, 2డి ఎకో తదితర పరీక్షలు నిర్వహించారు. క్లబ్ పి ఆర్ ఓ పాషా తెలిపారు.

# ఉర్కొండ మండలంలో ప్రజా పాలన గ్రామసభలు



**ఉర్కొండ,జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఉర్కొండ మండల పరిధిలోని రాచాలపల్లి మరియు ముచ్చర్ల పల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. మండలంలో మూడు టీంలు ఏర్పాటు చేసి ఈ గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ, తాసిల్దార్ రామకోటి, వ్యవసాయ అధికారి దీప్తి, టీం లీడర్ గా వ్యవహరించి, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించారు. ముచ్చర్ల పల్లి గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామ సభలు గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించడంలో ఎంతగానో సహాయపడాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని అధికారుల హామీ.


# ఆమనగల్లు మున్సిపాలిటీ 14వ వార్డులో గ్రామసభ విజయవంతం



**ఆమనగల్లు, జనవరి 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆమనగల్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 14వ వార్డులో పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డ్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాలే మల్లయ్య, వస్పుల మానయ్య, షర్ఫోదిన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ వద్ద జరగనున్న గణతంత్ర వేడుకలకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో పాటు ఇండోనేసియా బృందం హాజరు కానున్నట్లు సమాచారం. యుద్ధ వీరుల స్మారక స్థూపం వద్ద ప్రధాని మోదీ నివాళులు అర్పించనున్నారు. 300 మంది కళాకారులతో సారే జహాసే అచ్చా సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# 20వ వార్డు గ్రామ సభలో పెద్ద ఎత్తున పాల్గొనాలని మాజీ కౌన్సిలర్ నేరటి చిన్న

**కల్వకుర్తి, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ పరిధిలో గురువారం ఉదయం 9:30 గంటలకు బంగారు మైసమ్మ గుడి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా కొత్త రేషన్ కార్డు దరఖాస్తు పరిశీలన మరియు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా 20వ వార్డు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలన మరియు కుల గణన సర్వే ఆధారంగా రూపొందించిన జాబితాను పరిశీలించి, నిర్ణీత ధ్రువీకరణ తర్వాత అర్హులైన సభ్యులందరికీ ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ రెండు పథకాలకు అర్హులైన వారు, ఇప్పటివరకు రాకపోయినా, వార్డు సభలో మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలదు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.మాజీ కౌన్సిలర్ నేరటి అశోక్ మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారించుకోని, అవసరమైన ధ్రువపత్రాలు అందజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి,” అని చెప్పారు. “ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం మహత్తరమని, అందరికీ న్యాయం జరిగేలా చూస్తాము,” అని ఆయన తెలిపారు

# పుల్లల గోపిచంద్‌ను కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు



**హైదరాబాద్, జనవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హైదరాబాద్‌లో భారత బ్యాట్మింటన్ క్రీడాకారుడు, నేషనల్ కోచ్ పుల్లల గోపిచంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్. ఈ సందర్భంగా పుల్లల గోపిచంద్‌తో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు, యువత క్రీడల్లో రాణించేలా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని లక్ష్మీ నివాస్ కోరారు. ఈ సమావేశంలో ఊదరి రఘు ముదిరాజ్, ఏ. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు పట్ల ప్రజల అసంతృప్తి



**దేవరకొండ, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం 20 శాతం మంది లబ్ధిదారులకు మాత్రమే కొత్త రేషన్ కార్డులను ఇస్తోంది. 80 శాతం మంది అర్హులైన వారి లిస్టును గ్రామసభలో అధికారులకు అందజేయాలని సూచిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు కేవలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, కేవలం 18 లక్షల మంది మాత్రమే అర్హులని తేల్చారు. అందులో కూడా 15 శాతం లోపే పేర్లను నిర్ణయించారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైనవారికి లబ్ది చేకూరే విధంగా, మిగతా దరఖాస్తుదారుల వివరాలు గ్రామసభలో అధికారులకు అందచేయాలని సూచిస్తున్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 1.52 కోట్ల ఎకరాలకు “రైతు బంధు” పథకాన్ని అమలు చేయగా, ఇప్పటి ప్రభుత్వం 1.40 కోట్ల ఎకరాలకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన తరుణంలో, నిజమైన రైతులు ఈ పథకానికి అర్హులవుతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం

బట్టు చంద్రరెడ్డి టిజిఎస్ఆర్టిసి విశ్రాంతి కంట్రోలర్



**ఇబ్రహీపట్నం,జనవరి 21( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

యాచారం మండల పరిధిలో ని నక్కర్త – మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి బట్టు చంద్రరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి మేడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ కి పదివేల రూపాయలు అందజేశారు . ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల దాతల సహకారంతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తామని ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ తెలిపారు . మరియు పూర్వ విద్యార్థి TGS RTC విశ్రాంతి కంట్రోలర్ మేడిపల్లి గ్రామ నివాసి బట్టు చంద్రరెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎన్ఆర్ఐలుగా లాయర్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా డాక్టర్లు, ఆర్టీసీలో , డ్రైవర్ కండక్టర్లు... పోలీస్... వివిధ రాజకీయ పార్టీల నుంచి జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులుగా, సర్పంచ్ నుంచి వార్డు నెంబర్లు దాకా గెలిచినవారు ఉన్నారు కావున పూర్వ విద్యార్థులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజకీయ నాయకులు స్వచ్ఛందంగా , ముందుకు వచ్చి మన నక్కర్త మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలి మరియు సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు . ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థి బన్నే శ్రీశైలం, స్వచ్ఛంద సేవకులు ప్రొద్దుటూరు రవీంద్ర గుప్త పాల్గొన్నారు.




దావోస్:
టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో మంత్రులు నారా లోకేష్, టిజి భరత్.

# గ్రంథాలయాలకు మహర్దశ కల్పించింది మా బీఆర్ఎస్ ప్రభుత్వమే

-గ్రంథాలయాలను అభివృద్ధి చేసింది మేమే
-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో గ్రంథాలయాలకు మహర్దశ
-రూ. 2 కోట్లతో షాద్ నగర్ గ్రంథాలయాన్ని నిర్మించాం
-షాద్ నగర్ మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ అందె మహేశ్వర్




**షాద్ నగర్, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్ల పాలనలో గ్రంథాలయాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహకారంతో ముందుకు సాగామని షాద్ నగర్ మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి వివరించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు షాద్ నగర్ గ్రంథాలయాన్ని తాము నిర్మించినట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని లక్ష్మీనరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకొని అనేక కష్టనష్టాలను భరించిన తమకు అప్పటి ప్రభుత్వంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గ్రంథాలయ అభివృద్ధి కోసం తమను అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంపిక చేశారని గుర్తు చేశారు. నాలుగు కోట్ల రూపాయలతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించినట్టు తెలిపారు. అదే విధంగా కొందుర్గులో దాత సహకారంతో 671 చదరపు గజాల స్థలాన్ని సమకూర్చామని కోటి రూపాయల పై చిలుకుతో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆ నిధులు సరిపోవని మరికొన్ని నిధులు కావాలని అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చెప్పడంతో అక్కడ పనులు జరగలేదని పేర్కొన్నారు. అదే విధంగా కేశంపేట మండలంలో 10 లక్షల రూపాయలతో గ్రంథాలయ భవన మరమ్మత్తులు చేయించామని గుర్తు చేశారు. కొత్తూరు ఉమ్మడి మండల లో కూడా 98 లక్షలతో గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. గ్రంథాలయాలకు గత ప్రభుత్వంలో మహర్దశ కల్పించింది తమ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వివరించారు. అంతేకాదు అనేక రకాల పుస్తకాలతో పాటు ముఖ్యమైన పుస్తకాలను గ్రంథాలయాలకు సమకూర్చడం జరిగిందని అన్నారు. ఆనాడు తమ ప్రభుత్వం లో పాలమూరు జిల్లా జైలుకు ఖైదీల కోసం అనేక రకాల పుస్తకాలు అందజేయడం జరిగిందని దీనిపై అప్పటి డిజిపి ప్రత్యేకంగా స్థానిక గ్రంథాలయానికి అభినందనలు తెలిపారని గుర్తు చేశారు. అంతే కాకుండా రంగారెడ్డి జిల్లాలోని అనేక ప్రాంతాలకు కూడా పుస్తకాలను గ్రంథాలయాల కోసం అందజేసిన ఘనత తమదైనని చెప్పుకొచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రంథాలయాన్ని చందాలకు విరాళాలకు రియేటర్ల వద్ద ప్రసీదు బుక్కులు పట్టుకుని తిరిగిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక స్వయం ప్రతిపత్తిగా నిధులు సమకూర్చుకొని గర్వప్రదంగా గ్రంథాలయాలను నిర్వహించామని అన్నారు. గ్రంథాలయ నిర్మాణాల సమయంలో కాంట్రాక్టర్ నాసిరకం కట్టడాలు చేపడితే వెంటనే విజిలెన్స్ కు ఫిర్యాదు చేసి నాణ్యమైన భవనం నిర్మించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గత పది ఏళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా సరే గ్రంథాలయాలకు మహర్దశ కల్పించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని ఈ సందర్భంగా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు గాదె సుధాకర్ అందే జంగరాజ్ అల్లాడ శేఖర్ గడ్డం ఆంజనేయులు మహమ్మద్ సలీం మాంకా జగన్ అబ్దుల్ రవుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ





**కడ్తాల్, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా అదికారులు %ఱుఱూ, మీూ%, రాజేశ్వరి దేవి స్పష్టం చేశారు. మంగళవారం కడ్తాల్ మండల పరిధిలోని అనుమసుపల్లి, గోవిందపల్లి తండా, బాలాజీ నగర్ తండా, నర్లకుంట తండా, చల్లంపల్లి, గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలలో అదికారులు పాల్గొని ప్రజలకు, పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా అదికారులు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు



భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదే విధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అదికారులు సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్ బేగం, ఎంపిడివో సుజాత, మండల వ్యవసాయ అధికారిని శ్రీలత, వెటర్నరీ డాక్టర్ భాను నాయక్, మండల అదికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి




**వంగూరు జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రతినిధి నుండి, వంగూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాలు మన ఇంటి వద్దకే వస్తాయని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు. కె.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి జాబితాలో పేర్లు రాని వారందరూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అనగా ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ప్రభుత్వము ఏర్పడిందని, ప్రజల ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన అందించడం కోసం అందరికీ రేషన్ కార్డులు అందుబాటులోకి వచ్చే విధంగా కార్యచరణ రూపొందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు, ఎంపీడీవో విజయ భాస్కర్, తాసిల్దార్ మురళీమోహన్, డి టి ఓ వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్



**వెల్దండ,జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లో భాగంగా ఈ రోజు కొట్ర, పోచమ్మ గడ్డ తండా, అజిలాపూర్, బొల్లంపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందుతాయని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వత్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, శివరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## మాచర్ల గ్రామంలో ప్రజా పాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి పట్టణ పరిధిలోని మాచర్ల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా, నిజమైన నిరుపేదలకు ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తామని, రేషన్ కార్డు అమలు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇస్తామని, నిరుపేదలైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని వివరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాచర్ల గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ పలు అంశాలపై వివరాలు సేకరించారు. ప్రజా పాలన సమస్యలను నెరవేరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు. గ్రామ సభ విజయవంతంగా నిర్వహించబడింది.


# చింతలపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ విజయవంతం

**ఆమనగల్లు, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మండలం, చింతలపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగిన గ్రామ సభ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు – రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు – అమలుకు శ్రీకారం చుట్టారు. గ్రామ సభలో ప్రత్యేక అధికారి ఎం.ఆర్.ఓ లలితా, ఏ.ఈ.ఓ నికిత, జూనియర్ అసిస్టెంట్ సులోచన, సబ్ ఇన్స్పెక్టర్ కె.యాదయ్య, గ్రామ కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, యువ కాంగ్రెస్ నాయకులు కొప్పు శ్రీశైలం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొప్పు సాయిలు, మండల నాయకులు కొప్పు సుదర్శన్, కొప్పు యాదయ్య (మాజీ వార్డ్ సభ్యుడు), మాజీ వార్డ్ సభ్యులు రాంరెడ్డి, కుమార్, ప్రతాప్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై గ్రామ సభను విజయవంతం చేశారు. గ్రామ యువ కాంగ్రెస్ నాయకులు కొప్పు శ్రీశైలం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ



పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందచేయటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ పథకాల అమలు కార్యక్రమం నిరంతర ప్రక్రియ కావున, పథకం అమలు కానివారు నిరాశ చెందకుండా మిగతా విడతల్లో లబ్ధి పొందుతారని తెలియజేశారు. ప్రజలు ఎవ్వరూ అపోహలను, ఇతర పార్టీలు చెప్పే అసత్యాలను నమ్మవద్దని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా అప్లై చేసుకోవచ్చని, ఎవ్వరూ అధైర్యపడవద్దని ఆయన సూచించారు.

# జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు




**న్యూ ఢిల్లీ,జనవరి 21(నీలగిరి ఎక్స్ప్రెస్)**
జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) గుర్తింపు లభించింది. ఈసీ, జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ పంపింది. జనసేన పార్టీ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో చేరింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సృష్టించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది.

## భారతదేశపు మొదటి సోలార్ ఈవీ ఆవిష్కరణ



**ముంబై, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతదేశపు మొట్టమొదటి సోలార్ ఈవీని పుణెకు చెందిన వైవ్ మొబిలిటీ సంస్థ భారత్ మొబిలిటీ ఎక్స్పో2025లో ఆవిష్కరించింది రూ.3.25లక్షల (ఎక్స్-షోరూమ్) ధర కలిగిన వైవే ఈవా సోలార్ టెక్నాలజీ తో రానుంది.ఇందులో నోవా (9 కిలో వాట్), స్టెల్లా (12 కిలోవాట్), వెగా(18 కిలోవాట్) వేరియంట్లు ఉన్నాయి.ఈ వాహనం ప్రత్యేకమైన బ్యాటరీ రెంటల్ ప్లాన్ ను అందిస్తుంది. ఇందుకోసం కిలోమీటరుకు రూ.2 సబ్ స్క్రిప్షన్ ఖర్చు అవుతుంది.

# పిల్లి కళ్ల అమ్మాయికి బంపర్ ఆఫర్?

**హైదరాబాద్,జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో రుద్రాక్ష మాలలు అమ్ముతూ జీవిస్తూ.. తన అందంతో అందరినీ కట్టి పడేసిన మోనాలిసా గురించి అందరికీ తెలిసిందే.
పిల్లి కళ్లు.. అమాయకపు చూపులు.. అంతకు మించి ఎప్పుడూ నవ్వుతూనే కనిపించే ఈ అమ్మడు ప్రస్తుతం సోషల్ మీడియా క్వీన్‌గా మారిపోయింది. పెద్ద ఎత్తున ఈమె వీడియో లు వైరల్ అవుతుండగా.. వాటిని చూసిన ఓ బాలీవుడ్ డైరెక్టర్ ఈమెకు సినిమాలో ఛాన్స్ ఇవ్వా లని నిర్ణయించుకున్నారు.

**కుంభమేళా మోనాలిసాకు బాలీవుడ్ బంపరాఫర్..**
మహా కుంభమేళాలో రుద్రాక్ష మాలలు అమ్ముకుంటూ.. పొట్టకూటి కోసం కష్టపడుతున్న మోనాలిసా భోస్లే.. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ కు చెందిన అమ్మాయి. అయితే తరతరాలుగా పూసలు దండలు అమ్ము కుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబం నుంచి వచ్చిన ఈమె తన తమ్ముడిని చదివించేందుకు ఈ పని చేస్తున్నట్లు తెలిపింది. కొన్నేళ్లే బాగానే చదువు కున్న ఆమె కుటుంబానికి ఆర్థిక సమస్యలు ఏర్పడగా.. తమ్ముడి కోసం చదువుకు



దూరం కావాల్సి వచ్చిందని ఇటీవలే ఓ ఇం టర్వ్యూలో వెల్లడిం చింది మోనాలిసా. చూసేందుకు నల్లగానే ఉన్నా అద్భుత మైన అందం.. అంతకు మించిన కళ్లతో అందరినీ కట్టి పడేసింది. ఈమెను చూసిన ఓ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ తొలిసారి వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేశాడు. అది కాస్తా వైరల్ కావడంతో.. ఆమె చిన్నపాటి సెలబ్రిటీ అయిపోయింది. కుంభమేళాకు వెళ్లిన ప్రతీ ఒక్కరూ ఆమెను చూసేందుకు పోటీ పడుతున్నారు. ఆమెతో సెల్ఫీలు తీసుకుంటూనే, వీడియోలు తీస్తూ రచ్చ చేస్తున్నారు. ఆమెకు అది నచ్చకపో యినా.. అంతా అలాగే చేస్తుండడంతో ఏం చేయాలో పాలుపోక అమాయకంగా చూస్తోంది. ముఖ్యంగా ఎవరు మాట్లాడినా నవ్వుతూనే సమాధానం ఇస్తోంది. ఈ అమ్మడు.

# మహాకుంభమేళాకు మోదీ, రాష్ట్రపతి.. ఎప్పుడంటే!



**న్యూఢిల్లీ, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్రాజ్లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. కాగా, ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర మంత్రి అమిత్ జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధనఖడ్ ఫిబ్రవరి 1న, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చెయ్యనున్నారు.

## షాబాద్ లో రోడ్డు ప్రమాదం ఆటో అదుపు తప్పి పల్టీ

**షాబాద్, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



షాబాద్ మండల పరిధిలో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో అన్మోల్ గార్డెన్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగినట్లు షాబాద్ సిఐ కాంత రెడ్డి తెలిపారు. షాబాద్ పోలీస్ వారు తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్మోల్ గార్డెన్ సమీపంలో ఒక ఆటో రోడ్డు ప్రమాదానికి గురయ్యింది. సర్ధార్ నగర్ నుండి షాబాద్ గ్రామానికి ప్రయాణిస్తున్న ఆటో నంబర్ ( AP22TA 3757) లో 5 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం కుక్క ఆకస్మికంగా ఆటో ముందు రావడంతో జరిగిందన్నారు. డ్రైవర్ డి. రాములు కుక్కను తప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికునికి కాలి ఫ్యాక్చర్ అయ్యింది, ఇతరులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు..

# మహిళా కమిషన్‌కు వేణుస్వామి క్షమాపణలు

### –నాగచైతన్య, శోబితలపై వ్యాఖ్యలు ఉపసంహరణ



**హైదరాబాద్,**
మహిళా కమిషన్ నోటీసులతో దెబ్బకు దిగి వచ్చిన వేణుస్వామి క్షమాపణలు చెప్పారు. అలాగే గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. గతంలో నాగచైతన్య, సమంతలు ఎలా అయితే విడిపోయారో.. ఇప్పుడు నాగ చైతన్య, శోభితలు కూడా ఎక్కువ కాలం కలిసి ఉండరని జోష్యం చెప్పిన వేణు స్వామి.. ఉమెన్ కమిషన్ ముందు నాగ చైతన్య, శోభితలపై గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉమెన్ కమిషన్‌కు కూడా ఆయన క్షమాపణలు చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకూడని వేణు స్వామిని ఉమెన్ కమిషన్ హెచ్చరించింది. నాగ చైతన్య, శోభితల ప్రేమ వ్యవహారం బయటికి రావడం, ఆ తర్వాత పెళ్లి అనేలా వార్తలు వచ్చిన నేపథ్యంలో వేణు స్వామి ఎప్పటిలానే ఆ జంటపై జోష్యం చెప్పి.. ఇద్దరూ మళ్లీ విడాకులు తీసుకుంటారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీలో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఫిలిం జర్నలిస్ట్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఉమెన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఉమెన్ కమిషన్, వేణు స్వామికి నోటీసులు జారీ చేసింది. ఉమెన్ కమిషన్ నోటీసులను సవాలు చేస్తూ వేణు స్వామి హైకోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు కూడా ఉమెన్ కమిషన్ ముందు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేణు స్వామికి మరోసారి నోటీసులు జారీ చేసింది ఉమెన్ కమిషన్. దీంతో మంగళవారం ఉమెన్ కమిషన్ కార్యాలయానికి హాజరైన వేణు స్వామి.. గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని తెలిపి, క్షమాపణలు కోరారు.

# క్రీడలు స్నేహ, సౌభ్రాతృత్వాలను పెంపొందిస్తాయి

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ ...
-18 సంవత్సరాలుగా రాజీవ్ గాంధీ పేరిట ఈ అండర్-19 టీ-20 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్న
- క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు...





**అంబర్పేట్, జనవరి 21** (నీలగిరి ఎక్స్ ప్రెస్)
క్రీడలు స్నేహ, సౌభ్రాతృత్వాలను పెంపొందిస్తాయని, క్రీడల్లో కుల, మత, ప్రాంతాలనే భేదాభిప్రాయాలు ఉండదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. రాజీవ్ గాంధీ 18వ స్మారక అండర్-19 డే అండ్ నైట్ టీ-20 లీగ్ క్రికెట్ ఛాంపియన్షిప్ - 2025 పోటీలు అంబర్పేటలోని వాటర్ వర్క్స్ మైదానంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. వీటిని క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పి.విశ్వనాథన్, తమిళనాడు ఎమ్మెల్యే జె.ఎ.హసన్. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కమలాకర్రావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్రావు, టీపీసీసీ ప్రధాన కార్యదదర్శులు ఆర్.లక్ష్మణాయాదవ్, బొల్లు కిషన్లతో కలిసి దీపాదాస్ మున్షీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభా పాటవాలను పెంపొందించుకోవడానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయని చెప్పారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు గత 18 సంవత్సరాలుగా రాజీవ్ గాంధీ పేర ఈ అండర్-19 టీ-20 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏటా తాను ఇద్దరు క్రీడా కారులను ఎంపిక చేసి వారికి ప్రోత్సహమందిస్తున్నానని తెలిపారు. శ్రీలంక, యూఏఈ, మలేషియా దేశాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రికెట్ ఆటగాళ్లు పోటీలలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ ఫెడరేషన్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ శంభుల శ్రీకాంత్ గౌడ్, క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆది అవినాష్, సీపీఎఫ్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ పాషా, సీఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కుమార్, టెక్నికల్ సెక్రటరీ రజినీకాంత్, మహేందర్ గౌడ్, షకీల్, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఎదురు కాల్పుల్లో జవాన్ మృతి


సంతాపం ప్రకటించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,** (నీలగిరి ఎక్స్ ప్రెస్)
జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందాడు. ఈ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ కార్తీక్ సంతాపం ప్రకటిస్తూ.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నానని చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి కావడం బాధాకరమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. దేశ రక్షణ కోసం అమరుడైన జవాన్ చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని, ఆయన కుటుంబానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం పరంగా అండగా ఉంటామని మంత్రి స్పష్టం చేశారు.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

-దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు



**హైదరాబాద్,** (నీలగిరి ఎక్స్ ప్రెస్)
హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్షితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య


మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ఘటన



**మహబూబ్‌నగర్** (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

# మూడో ప్రపంచ యుద్ధం రానివ్వను

- అక్రమ వలసదారులను బహిష్కరిస్తా
- బైడెన్ చర్యలు రద్దు
- టిక్‌టాక్‌లో 50 శాతం వాటా : ప్రమాణస్వీకారానికి ముందు ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్:** (నీలగిరి ఎక్స్ ప్రెస్)
మూడో ప్రపంచ యుద్ధం రాకుండా అడ్డుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. దేశ సరిహద్దుల అతిక్రమణను నిరోధిస్తానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల వ్యవధిలోనే మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న కార్యనిర్వాహక చర్యలన్నింటినీ రద్దు చేస్తానని స్పష్టం చేశారు. టిక్‌టాక్ ఉమ్మడి భాగస్వామ్యంలో అమెరికాకు యాభై శాతం వాటా ఉంటుందని ప్రకటించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ వన్ అరేనాలో జరిగిన మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) విజయోత్సవ ర్యాలీని ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. 'అమెరికా చరిత్రలో ఏ అధ్యక్షుడు చేయని విధంగా ప్రజలకు అత్యుత్తమమైన మొదటి రోజును, అతి పెద్ద మొదటి వారాన్ని, అత్యంత అసాధారణమైన తొలి వంద రోజులను అందించబోతున్నాము' అని ఆయన చెప్పారు.

**ఇక భారీగా 'బహిష్కరణలు'**

'రేపు సాయంత్రం సూర్యాస్తమం అయ్యే లోగా మా దేశంపై అక్రమ వలసదారుల దాడిని నిలిపేస్తాం. సరిహద్దులను అతిక్రమించి అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారు తిరిగి స్వస్థలాలకు పోవాల్సిందే. మా సంపదను తిరిగి దక్కించుకుంటాం' అని ట్రంప్ అన్నారు. అధికార యంత్రాంగం త్వరలోనే దేశ సరిహద్దులను తన నియంత్రణలోకి తీసుకుంటుందని చెప్పారు. అమెరికా చరిత్రలోనే అతి పెద్దదైన 'బహిష్కరణ' ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. వేలాది మంది అక్రమ ఇమ్మిగ్రెంట్లను స్వదేశాలకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు. 'దానికి ముందు బహిరంగ సరిహద్దులు, కారాగారాలు, మానసిక సంస్థలు, మహిళల క్రీడల్ని పురుషులు ఆడడం, ట్రాన్స్‌జెండర్ల గురించి కనీసం ఎవరూ ఆలోచించనైనా ఆలోచించరు. అమెరికా భూభాగంలో అక్రమంగా నివసిస్తున్న వారిని, వలస వచ్చిన నేరగాళ్లను బహిష్కరిస్తాం' అని చెప్పారు.

**అదంతా నా ఘనతే**

గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి కుదిరిన ఒప్పందం తన ఘనతేనని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే యుద్ధమే వచ్చి ఉండేది కాదని అన్నారు. 'మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం తొలి దశగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించాము. నవంబరులో మన చారిత్రక విజయం కారణంగానే ఇది సాధ్యపడింది. తొలి బందీ ఇప్పుడే విడుదలయ్యాడు. ఒప్పందాన్ని తానే కుదిర్చానని బైడెన్ చెబుతున్నాడు. మంచిదే%ౌ%నేను అధ్యక్షుడిగా ఉండి ఉంటే గాజా యుద్ధం జరిగేదే కాదు' అని అన్నారు. బాధ్యతలు చేపట్టబోతున్న తమ అధికార యంత్రాంగం మూడు నెలల కంటే తక్కువ వ్యవధిలోనే ఇదంతా సాధించిందని చెప్పారు. 'వారు నాలుగు సంవత్సరాలు అధ్యక్షులుగా ఉండి చేసిన దాని కంటే అధ్యక్షుడిని కాకపోయినా నేను అంతకంటే ఎక్కువే సాధించాను' అని వ్యాఖ్యానించారు. 'ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేస్తాను. మధ్యప్రాచ్యంలో గందరగోళాన్ని నివారిస్తాను. మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా అడ్డుకుంటాను' అని ట్రంప్ చెప్పుకొచ్చారు.

**మళ్లీ వచ్చిన టిక్‌టాక్**

టిక్‌టాక్‌ను ఆన్‌లైన్‌లోకి తెచ్చిన ఘనత కూడా తనదేనని ట్రంప్ చెప్పారు. చైనీయులకు చెందిన వీడియో-షేరింగ్ యాప్‌ను కాపాడేందుకు అమెరికా ఉమ్మడి భాగస్వామ్యాన్ని నెలకొల్పుతుందని తెలిపారు

# జమిలీ ఎన్నికలపై ఈ నెల 31న జేపీసీ రెండో సమావేశం



**న్యూఢిల్లీ, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జమిలీ ఎన్నికలపై ఈ నెల 31న జేపీసీ రెండో సమావేశం ఒకే దేశం-ఒకే ఎన్నిక ప్రతిపాదనలకు సంబంధించిన బిల్లులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపిసి) రెండో సమావేశం ఈ నెల 31న జరుగనుంది. రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ) బిల్లులను గత శీతాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లులను పరిశీలించాలని కమిటీకి సూచించారు. జేపీసీ తొలి సమావేశం ఈ నెల 8న జరిగిన విషయం తెలిసిందే.


# మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు




**హైదరాబాద్, జనవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు రెండో రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని... విన్సెంట్ క్లర్క్‌కు

# విజయ్ సినిమా టీజర్ రెడీ

ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో సినిమా కూడా చేస్తున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది.






# ఏసుబాయిగా రష్మిక

## -ఆకట్టుకుంటున్న న్యూగెటప్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

# .క్యాజువల్ లుక్‌లో మెరిసిన నిత్యామీనన్..

సినీ ఇండస్ట్రీలో టాలెంటెడ్ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న భామల్లో నిత్యామీనన్ ఒకరు. తన నటనతో నిత్యా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. అలా ఎలా సినిమాతో తెలుగులోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. గ్లామర్ షోకు దూరంగా ఉంటూ కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించిన ఈ అమ్మడు..ప్రస్తుతం నిత్యామీనన్ ఎక్కువగా తమిళ్, మలయాళ సినిమాల్లోనే నటిస్తుంది. తెలుగులో చివరిగా పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాలో కనిపించింది ఈ చిన్నది ఆతర్వాత మరో తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇటీవలే తిరుచిత్రంబలం సినిమాలో తన నటనకు ఉత్తమ నటిగా జాతీయ ఫిల్మ్ అవార్డ్ అందుకున్న సంగతి తెలిసిందే.తిరుచిత్రంబలం సినిమా 2022లో థియేటర్లలో విడుదలైంది. ఇందులో ధనుష్, నిత్యా మీనన్, ప్రకాష్ రాజ్, భారతీరాజా, రాశి ఖన్నా, ప్రియా భవానీ శంకర్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే నిత్యామీనన్ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఎలాంటి గ్లామర్ షో లేకుండా బ్యూటీ ఫుల్ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటుంది ఈ చిన్నది.





# ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సైఫ్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. గత వారం సైఫ్ ఇంటికి చోరీకి వచ్చిన దుండగుడు నటుడిపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి అనంతరం తీవ్ర గాయాలతో లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆరు రోజుల చికిత్స అనంతరం ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు వైద్యులు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈనెల 16న సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరుసార్లు సైఫ్‌ను దుండగుడు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నటుడికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. మరోవైపు సైఫ్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.